ప్రజాశక్తి
సోమవారం 26 ఆగస్టు 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





27న 'ఆవాజ్' ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు : పార్లమెంట్లో ఇటీవల ప్రవేశపెట్టిన వక్ఫ్ -40 చట్ట సవరణను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 27న గాంధీ బొమ్మ నుంచి కలెక్టరేట్ వరకు జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని 54వ డివిజన్ జనార్ధన్ రెడ్డి కాలనీలో ఆవాజ్ కమిటీ సభ్యులు కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానిక నాయకులు జాఫర్ మాట్లాడుతూ మోడి ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తరువాత వక్ఫ్ ఆస్తులను గుంపగుత్తంగా బడా పెట్టుబడిదారులకు అప్పగించేందుకు ఈ చట్ట సవణలను చేసిందన్నారు. మైనార్టీలు చైతన్య వంతులై వక్ఫ ఆస్తులను పరిరక్షిం చుకోవాలన్నారు. ఆవాజ్ నగర కమిటీ సభ్యులు సమీవుల్లా, సభ్యులు రసూల్, ఫజుల్ తదితరులు పాల్గొన్నారు.



పడకేసిన 'పార్కు' పనులు

- అభివృద్ధి పనుల్లో అలసత్వం
- రూ. 50 లక్షలు మంజూరైనా ఫలితం శూన్యం..
- గత పాలకుల ప్రయత్నాలు వృథా
- ఎంఎల్ఎ 'ఇంటూరి' దృష్టిసారించాలి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలో చక్కగా ఉన్న పార్కును తీసివేసి అద్భుతమైన, అధునాతన సౌకర్యాలతో కొత్త పార్కు నిర్మిస్తామని అధికారులు గత పాలకులు చేసిన ప్రయత్నాలు హుళక్కయ్యాయి. కందుకూరు పట్టణ నడిబొడ్డున కందుకూరు పంచాయతీగా ఉన్నప్పటి నుంచి దివి లింగయ్య నాయుడు పేరుతో పార్కు ఉంది. ఆ పార్కు రకరకాల మార్పులు చెందుతూ వచ్చింది. అద్భుతమైన పార్కు కాక పోయినప్పటికీ పచ్చని నీడనిచ్చే చెట్లు.. సేదతీరడానికి అవసరమైన సిమెంట్ బల్లలు ఉన్నాయి. మున్సిపాలిటీకి ముందు పంచాయతీ కాలంలో పిల్లలు ఆడుకునే జారుడు బల్లలు, ఊయలలు ఉండేవి. ప్రజలు చదువుకోవడానికి వార్తాపత్రికలు ఇక్కడ ఉండేవి. అలాంటి పార్కును ఆధునీకరించి ప్రజలకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంతో నిర్మించాలనిమాజీ శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి భావించారు. రూ. 50 లక్షల నిధులు మంజూరు చేశారు. మున్సిపల్ అధికారులు టెండర్లు పిలిచారు. టెండర్లు దక్కించుకున్న వ్యక్తి వెంటనే పనులు ప్రారంభించడంతోఉన్న పార్కులని చెట్లు, సిమెంట్ బల్లలు, ప్రహరీ గోడను తొలగించారు.



పార్కు నిర్మించాల్సిన ప్రాంతంలో చిల్లచెట్లు ఉన్న దృశ్యం



కొద్దిపాటి పనులు జరిగిన ప్రాంతం

పనుల ప్రారంభించి మధ్యలో ఆపివేశారు. దాదాపు రెండేళ్లుగా పనులు నిలిచిపోవడంతో గతంలో ఒక వెలుగు వెలిగిన పార్కు ప్రాంతం చిల్ల చెట్లు మొలిచి అడవి మాదిరిగా తయారైంది. జంతువులకు ఆవాసంగా మారింది. పార్కు కోసం మంజూరు చేసిన రూ. 50 లక్షల్లో కేవలం రూ. 10 లక్షల విలువగల పనులు కాంట్రాక్టర్ చేశారు. ఇంకా రూ. 40 లక్షలు పనులు జరగాల్సి ఉంది. పార్కు పనులు టెండర్ దక్కించుకున్న వ్యక్తి ప్రస్తుతం టిడిపిలో కొనసాగుతున్నారు. పనులు జరగకపోవడానికి ప్రధాన కారణం రాజకీయ నాయకులు అని తెలుస్తోంది. కొత్తగా ఎన్నికైన శాసన సభ్యుడు ఇంటూరి నాగేశ్వరరావు పనులు పూర్తి కాకుండా నిలిచిపోయిన పార్కు విషయంలో దృష్టిసారించి ఆ పార్కును ప్రజల అవసరాలకు ఉప యోగపడే విధంగా తీర్చేదిద్దాల్సిన అవసరముంది.

మహిళా సాధికారతకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని స్వయం సహాయక సంఘాల్లోని 1.20 లక్షల మంది మహిళల సాధికారతే లక్ష్యంగా లక్ పతి దీదీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహారాష్ట్రలోని జలగాన్ లో నిర్వహించిన లక్ పతి దీదీ సమ్మేళన్ కార్యక్రమం ద్వారా దేశంలోని స్వయం సహాయక సంఘాల మహిళలనుద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుండి డిఆర్డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి, స్వయం సహాయక సంఘాల మహిళలు వర్చువల్ గా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలోని పొదుపు సంఘాల్లోని 1.20 లక్షల మంది మహి ళలను గుర్తించి, వారికి అవసరమైన జీవనో పాదు లను కల్పించి లక్షాధికారులను చేయాలనే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. అనంతరం జిల్లాలోని పొదుపు సంఘాల మహిళలకు ప్రశంసా పత్రాలను, 869 స్వయం సహాయక సంఘాలకు 105.75 కోట్ల లక్ పతి దీదీ బ్యాంకు రుణాల చెక్కు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా రూ.7 కోట్ల ఉన్నతి రుణాలు, స్త్రీ నిధి ద్వారా రూ. 50 కోట్ల కు సంబంధించిన బ్యాంకు చెక్కులను లబ్ధి దారులకు అందజేశారు. జిల్లా సమైక్య అధ్యక్షురాలు శారమ్మ, ఎపిడి రాజు, ఎపిఎంలు, డిపిఎంలు ఉన్నారు.



స్త్రీ నిధి చెక్కు ఆవిష్కరిస్తున్న పీడీ సాంబశివారెడ్డి

వెంకటాచలం :వెంకటాచలంలోని వెలుగు కార్యాలయంలో ఆదివారం వెలుగు ఎపిఎం టీ సుమతి ఆధ్వర్యంలో పొదుపు సంఘాల్లోని డ్వాక్రా మహిళల కోసం కేంద్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లకపతి దీదీ యోజన పథకానికి సంబంధిం చికార్యక్రమం చేపట్టారు.టిడిపి మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ పాల్గొన్నారు. డ్వాక్రా మహిళలు రాజా యాదవ్ ను సన్మానించారు. అనంతరం పొద ుపు సంఘాలకు సర్టిఫికెట్లను అందజేశారు. వెలుగు సీసీలు ఓబమ్మ, రాజేశ్వరమ్మ,విజయమ్మ, మాధవి డ్వాక్రా మహిళలు ఉన్నారు.



వెంకటాచలంలో..

నిందితులను శిక్షించాలి : ఐద్వా

ప్రజాశక్తి -నెల్లూరు

కలకత్తా ఆర్ జి కర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ట్రైనింగ్ డాక్టర్ గా పనిచేస్తున్న జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగాశిక్షించాలని 18, 19 డివిజన్ ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. సిపిఎం శాఖ కార్యదర్శి టి. కుమార్ మాట్లాడాఉ. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. మహిళల పై జరుగు తున్న దాడులను వెంటనే అరికట్టాలన్నారు. వైద్యుల రక్షణకు చట్టం తేవాలన్నారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీలో ఐద్వా శాఖ కార్యదర్శి జానకమ్మ, కాంతమ్మ, పెంచలమ్మ, రత్న, టి. కుమార్, టి. శ్రీనివాసులు , మహిళా సంఘం, డివైఎఫ్ఐ ,సిఐటియు నాయకులు కార్యకర్తలుఈ ర్యాలీలో పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో ప్రదర్శన



కేక్ కట్ చేస్తున్న సన్నారెడ్డీ సురేష్ రెడ్డి - రమ్య దంపతులు

ఘనంగా పెళ్లిరోజు వేడుక

ప్రజాశక్తి-కందుకూరు : తన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో, ఆపన్నులకు తోడుగా నిలిచే పేరున్న సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ అధినేత సన్నారెడ్డి సురేష్ రెడ్డి, ఆయన సతీమణి రమ్య 25 ఏళ్ల వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని స్నేహితులు, శ్రేయోభిలాషులు కందుకూరు మానసిక వికలాంగుల కేంద్రంలో భోజనాలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన దంపతులు ఎంతో సంతోషంతో పాలుపం చుకున్నారు. ఒకరికొకరు తోడుగా ఉండడమే కాకుండా, సేవా వితరణలో లో కూడా పాలుపంచుకుంటూ తమ పెద్ద మనసు చాటుకుంటున్న ఆదర్శ దంపతులకి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులోని అంకమ్మ తల్లి ఆలయ అనివేటి మండప నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అనివేటి మండప నిర్మాణానికి ఆదివారం ఒంగోలుకు చెందిన ముక్తినూతలపాటి వెంకటేశ్వరరావు భార్య లావణ్య లక్ష్మి కుమారులు అరుణ్ వశిష్ట, అనుదీప్ రూ 69,120 విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యుడు ఆవుల మాధవరావుకు అందజేశారు. కమిటీ సభ్యులు ఆవుల మాధవరావు మాట్లాడారు. ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు,ఉపాధ్యాయులు పి మురళి పాల్గొన్నారు.



'ఒపిఎస్' అమలు చేయాలి : బిటిఎ

ప్రజాశక్తి-నెల్లూరు : పాత పెన్షన్ విధానం అమలు చేయాలని బహుజన టీచ్చర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం బిటిఎ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మణి సుబ్బు,మాస ప్రసాద్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమకు భద్రతలేని, భరోసాలే నటువంటి సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని దేశవ్యాప్తంగా గత దశాబ్ద కాలం నుంచి ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లు ఉన్న కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు రాబోతున్నటువంటి ఐదు రాష్ట్రాల ఎన్నికలను దష్టిలో పెట్టుకొని కంటితుడుపు చర్యగా యుపిఎస్ పథకాన్ని అమలు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.



గిరిజనులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి- వెంకటాచలం

మండల కేంద్రంలోని బెతెలు చర్చి ఆవరణంలో నైనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజనులకు దుస్తులు, భోజనాలు పంపిణీ చేశారు. నైనా ఫౌండేషన్ చైర్ పర్సన్ ఎన్.సి సుహాసిని మాట్లాడారు. నైనా ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. డాక్టర్ సైమన్ సాహిత్,అబ్రహం, సునీతమ్మ, లాజరు ఉన్నారు.

74 కేజీల గంజాయి స్వాధీనం

డిఎస్‌పిని కారుతో ఢీకొట్టిన కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి నెల్లూరు

విశాఖ ఏజెన్సీ లో గంజాయి కొనుగోలు చేసి, దానిని తిరుపతి లో ఎక్కువ ధర కు అమ్మడానికి కారు లో వెళ్తుండగా వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద అడ్డగించిన పోలీస్ అధికారులపై వాహనంతో గుద్ది హుడాయించిన గంజాయి ముఠా సభ్యుడు అర్జి సత్యనారాయణ ను పోలీసుల అరెస్ట్ చేశారు. ఆ స్మగ్లర్ నుంచి 74 కేజీల గంజాయి, కారును స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం మనుబోలులో ఏర్పాటు చేసన విలేకరుల సమావేశంలో వివరాలను మీడియాకు వివరించారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి విధి నిర్వహణలో ఉన్న రూరల్ డిఎస్పి జి శ్రీనివాసరావుకు వచ్చిన సమాచారం మేరకు వారి సిబ్బందితో వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సమయంలో నెల్లూరు వైపు నుంచి వస్తున్న 39 డీజే 1000 నెంబరు గల కారును సిబ్బంది సాయంతో ఆపి తనిఖీ చేసేందుకు ప్రయ త్నించంగా అందులో ఉన్న వ్యక్తులు కారును ఆపినట్లు గా ఆపి ఒక్కసారిగా పోలీసులపై దూకించగా పోలీసులు అప్రమత్తమై తప్పుకున్నారు. ఈ క్రమంలో రూరల్ డిఎస్పికి కారు తగిలి కింద పడిపోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నగర డి.ఎస్.పి డి. శ్రీనివాస రెడ్డి ని ముగ్గురు సి.ఐ లు (పొదలకూరు, వెంకటాచలం, కోవూరు) టీములుగా ఏర్పడ్డారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పొదలకూరు సిఐ రాంబాబు ఈ కేసులో పరారైన సత్యనారాయణ ను అరెస్ట్ చేశారు. అతని కారు లో ఉన్న 74 కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

డివైఎఫ్‌ఐ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు :

బాలాజీ నగర్‌లోని రామచంద్రారెడ్డి భవన్‌లో 15వ డివిజన్ డివైఎఫ్ఐ సమావేశం జరిగింది. నూతన అధ్యక్ష కార్య దర్శులుగా కళ్యాణ్ తిరుపతి జగదీష్‌లను ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డివైఎఫ్ఐ నగర కార్యదర్శి నరసింహ మాట్లా డారు. నూతనంగా ఎన్నికైన స్థానిక డివైఎఫ్ఐ కమిటీ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని సూచించారు. అదేవిధంగా ప్రజా సమస్యలపైనా స్పందించా లన్నారు. నగరంలో ముఖ్యంగా దోమల సమస్య అధికంగా ఉందని, నగరంలో ప్రబలుతున్న విష జ్వరాల కట్టడికి ప్రభుత్వం స్పందించేవిధంగా ఉద్యమించాలన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువతలో చైతన్యం కల్పించేందుకు కృషి చేయాలన్నారు. డివైఎఫ్ఐ మాజీ నాయకులు పి సూర్యనారాయణ, ఏ శ్రీనివాసులు రెడ్డి పాల్గొనే ప్రసంగించారు



మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు


రైతులకు పరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ : ఎపి జెన్కో యాష్ పాండు కట్ట తెగి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 3 లక్షల పరిహారం.. కుటుంబానికి రూ. 25 వేలు నష్టపరిహారం చెల్లించాలి కోరుతూ 27న పైనాపురం పంచాయ తీలోని ముసునూరు వారి పాలెంలో సాయంత్రం జరిగే సదస్సును జయప్రదం చేయాలని ఆదివారం సిఐటియు నాయ కులు కరపత్రాలు పంపిణీ చేశారు. సిఐటియు కష్ణపట్నం ఇండస్ట్రియల్ క్లస్టర్ అధ్యక్షులు గడ్డం అంకయ్య ,ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ సభ్యులు పట్టపు జయరామయ్య గిరిజన సంఘం నాయకులు కన్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు చిన్న ఉన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో 'కృష్ణచైతన్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ

నెల్లూరు నగరంలోని కష్ణ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎంసిఎ మూడో సెమిస్టర్ ఫలితాల్లో యూనివర్సిటీ స్థాయిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ఆర్ వి కష్ణారెడ్డి, పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రానా ప్రమోద్ రెడ్డి అభినందించారు. ఆదివాం కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ విడుదల చేసిన ఎంసిఎ మూడో సెమిస్టర్ ఫలితాలలో తమ విద్యార్థులు ఆర్ నలుబోలు సుమ 635 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. తేజస్విని 634 మార్కులతో ద్వితీయ స్థానం, చైతన్య 628 మార్కులు సాధించి తతీయ స్థానంలో నిలిచారని తెలిపారు. ఇంతటి విజయాలకు కారకులైన అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులకు వారు అభినందనలు తెలిపారు. కళాశాల అకాడమిక్ డాక్టర్ పి ప్రసాద్, అధ్యాపకులు విద్యార్థులు డీన్ మల్లికార్జునయ్య, అడ్మిన్ డీన్ జ్యోతి, ప్రిన్సిపల్ పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ ఆర్‌వి కృష్ణారెడ్డి తదితరులు



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

బిసిలకు అండగా ఉంటాం..!

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని జనార్ధన స్వామి కళ్యాణ మండపంలో ఆదివారం ఎంయల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకి ఆత్మీయ సన్మానం జరిగింది. ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి బిసిలు వెన్నుముకగా నిలిచారన్నారు. గతంలో స్వర్గీయ ఎన్‌టిఆర్ తర్వాత నారా చంద్రబాబు నాయుడు బిసిలకు రాజకీయంగా అనేక అవకాశాలు కల్పించారన్నారు. చేతివృత్తుల వారికి సబ్సిడీ రుణాలు అందిం చారన్నారు. బిసిలను అన్ని విధాలుగా ఆదుకుం టున్నారన్నారు. వైసిపి ప్రభుత్వంలో బిసిల కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన జగన్, సంక్షేమం కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. తన గెలుపునకు సహకరించిన బీసీ సోదర సోదరీమణులు, ముఖ్యంగా కుమ్మర శాలివాహనులకు హదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు. త్వరలో ఏర్పాటు చేయబోయే ఆంధ్ర ప్రదేశ్ శాలివాహన కార్పొరేషన్ లో కందుకూరు నుంచి ఒకరికి డైరెక్టర్ గా అవకాశం కల్పించబోతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం భాస్కర శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అద్దంకి సుబ్బారావు, కందుకూరు పట్టణ కమిటీ గౌరవ అధ్యక్షుడు కరేటి రామరాఘవులు, సలహాదారు కలిగివాయి మాల్యాద్రి, అధ్యక్షులు కలికివాయి కష్ణ, ఉపాధ్యక్షులు ఆముదాలపల్లి మాల్యాద్రి, కార్యదర్శి అద్దంకి మాల్యాద్రి, సహాయ కార్యదర్శి చీర్లదిన్నె మాల్యాద్రి, కోశాధికారి ముసిలిమడుగు కొండయ్య ఉన్నారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

అసత్య ఆరోపణలు చేశారని ఫిర్యాదు

ప్రజాశక్తి - వెంకటాచలం : వెంకటాచలం పోలీస్టేషన్‌లో టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. మండలంలోని కందలపాడు గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు పెంచలయ్య సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేశాంరటూ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ ఫిర్యాదు చేశారు. అతస్య ఆరోపణలు చేసిన పెంచలయ్యను విచారించాలన్నారు.

లేఅవుట్లలో అసాంఘిక కార్యక్రమాలు


మందుబాటిళ్లను చూపుతున్న టిడిపి నేత

ప్రజాశక్తి-బిట్రగుంట
బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలో జగనన్న లేఅవుట్లలో కట్టిన గృహాలు మందుబాబులకు, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని రామ స్వామిపాలెం టిడిపి సీనియర్ నాయకులు లేళ్లపల్లి కిషోర్ బాబు పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇల్లు లేని వారి కోసం జగనన్న లేఅవుట్లలో ఇల్లు కట్టి తాళాలు ఇస్తామని ప్రభుత్వం మాట తప్పిందన్నారు. బోగోలు మండలంలో 16 పంచాయతీల కేటాయించిన లేఅవుట్‌లో బాగున్నాయని విశ్వనాథరవపేటకు చెందిన లేఅవుట్ నివాసయోగ్యానికి పనికిరాదని గ్రామస్తులు ప్రభుత్వానికి మొత్తుకున్న బలవంతంగా ప్రజలకు కేటాయించారని తెలిపారు. విశ్వనాథరావుపేట పంచాయతీలో కేటాయించిన లేఅవుట్‌పై ప్రజాశక్తిలో రాసిన కథనాలకు జాయింట్ కలెక్టర్ వచ్చి పరిశీలించారని తెలిపారు. లే అవుట్‌కు ముందు సమాధులు, కాలువ, వెనక చెరువు ఉండడంతో వర్షాకాలం వస్తే ఇల్లు ఊటేక్కుతాయని, లబ్ధిదారులను బలవంతంగా బేస్ మట్టాలు వేసుకోవాలని అధికారులు ఒత్తిడి చేయడంతోగత అప్పులు చేసి కొందరు బేస్ మట్టం వేసుకున్నారని, గృహ నిర్మాణ శాఖ అధికారులు లబ్ధిదారులకు బిల్లులు సరిగా అందించకపోవడంతో సగంలోనే ఇల్లులు నిలిచిపోయాయని తెలిపారు. శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో కావలి శాసనసభ్యుడు దగుమాటి కృష్ణారెడ్డి ఇళ్లు సగం కట్టిన ఆపేసిన వారికి త్వరలోనే బిల్లులు అందేలా చూస్తామని, ఇల్లు పూర్తిస్థాయిలో మొదలు పెట్టని వారికి పెరిగిన ధరలు దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు నాలుగు లక్షల రూపాయల వరకు రుణాన్ని లబ్ధిదారులకు అందిస్తుందని తెలిపారు. అధికారులు స్పందించి ఇళ్లు కట్టుకునే వారికి బిల్లులు త్వరగా ఇస్తే నిర్మాణాలను పూర్తిచేసుకుని సొంతింటిలో నివసించేందుకు అవకాశం ఉందని ప్రజలు కోరుతున్నారని తెలిపారు.



గిరిజనులకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం నివాసులు గణేశం.హజరత్ రెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా ఆదివారం వారి కుమారులు గణేశం. అజయ్ రెడ్డి, గంగిరెడ్డి బుడంగుంటలోని గిరిజనులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గణేశం.హజరత్ రెడ్డి కుమారుడు గణేశం అజయ్ రెడ్డి, మనవరాలు గణేశం.అర్చన రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేటి దాత గణేశం.అజయ్ రెడ్డి మాట్లాడుతూ తమ తండ్రి హజరత్‌రెడ్డి జ్ఞాపకార్థంగా పేదలకు భోజనం అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే తమ తండ్రి వారి మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా నేటికీ నాలుగు సంవత్సరాలుగా పేదలకు సేవలందిస్తూ ఉన్నామని తెలిపారు. ఇలాగే అవకాశం ఉన్నప్పుడల్లా సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదలకు సేవలను అందిస్తామని తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటి దాత గణేశం. అజయ్ రెడ్డి నేటికి నాలుగు సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా పేదలకు సేవలందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. నేడు వారి తండ్రి పేరు మీద నిరుపేదలకు భోజనం వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.

ప్రత్యేక పూజలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని చింతచెట్ల కాలనీవాసులు ఆదివారం తమ ప్రాంత సమస్య కోసం నాగదేవతకు ప్రత్యేక పొంగళ్లు పెట్టుకుని దేవతకు నైవేద్యం సమర్పించారు. తమ కాలనీలో ఇటీవల నెలకొన్న స్థల సమస్యపై తమ ప్రాంత అభివృద్ధి కోసం నేడు ఉదయాన్నే పొంగళ్ళు పెట్టుకొని అనంతరం నాగదేవత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవత శిలకు ప్రత్యేక పూలంకరణ చేసి పసుపు కుంకుమతో అలంకరణ చేశారు. అనంతరం దేవతను కాలనీవాసులు పూజిస్తూ తమ ఇళ్లకు, కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కొందరు మహిళలకు నాగదేవత ఒంట్లో పూని పూనకంతో వారు దేవతను కీర్తించారు. మిగతా మహిళలు అమ్మవారికి నైవేద్యాలు పెట్టి పూజలు నిర్వహించారు. తర్వాత ఒంట్లో అమ్మవారు పూనీ పూనకం వచ్చిన మహిళలపై పసుపు నీళ్లు చల్లి శాంతింపజేశారు. ఈ సందర్భంగా ఇక్కడ ఉండే వారు మాట్లాడుతూ తాము మూడు తరాలుగా ఇక్కడ నివసిస్తున్నామని ప్రస్తుతం తమ ప్రాంతాన్ని ఖాళీ చేయమంటూ అధికారులు సూచించడంతో తమకు ఎంతో ఆవేదనగా ఉందని ఎన్నో యేళ్లుగా తాము నివసిస్తున్న తమ ప్రాంతంలో ఇక్కడ చిన్నపాటి ఇల్లు నిర్మించుకొని పూట కూలీలుగా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమకు న్యాయం చేయాలని అందుకోసం పొంగళ్లు పెట్టుకున్నామని తెలిపారు.

ఘనంగా కుంకుమార్చన

ప్రజాశక్తి-సంగం : మండల కేంద్రంలోని గంగమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం వైభవంగా కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారిని విశిష్ట పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ



ప్రజాశక్తి-జలదంకి : జలదంకి నూతన రెండవ ఎస్ఐగా సయ్యద్ లతీ ఫున్నీషా ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు జలదంకి పోలీస్ స్టేషన్ పరిధిలో చక్కగా విధులు నిర్వహించిన పి.ఆదిలక్ష్మి నెల్లూరు వికలాంగుల బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎస్ఐ సయ్యద్ లతీ ఫున్నీషాకు పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా అభినందించారు. ఆమె మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు భాగం కావాలని ఆమె కోరారు. ఎవరైనా సరే శాంతిభద్రతలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే అటువంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పెగళ్లపాడు ఎస్టీ కాలనీలో కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పెరుమాళ్ల చిన్న పెంచలమ్మను జనసేన నాయకులు ఆదివారం పరామర్శించారు. ఆమె యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని నెలకు సరిపడ నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ జనసేన నాయకులు మాధవ్, ఉప ఇన్‌ఛార్జ్ నాగరాజు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి డబ్బుగొట్టు సునీల్ యాదవ్ పాల్గొన్నారు.

'మంచిమాట' కార్యక్రమం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తెలుగుభారతి సేవా సమితి వారు సమావేశ మందిరంలో ఆదివారం మంచిమాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో సంతృప్తి పడటమే, జీవితంలో ఎంతో కంటే నిరాశగా, వెలితిగా ఫీలవుతూ బతుకుతుంటారని అన్నారు. ఎక్కడో ఎవరో అరుదుగా అతి కొద్దిమంది మాత్రమే జీవితాన్ని పరిపూర్ణంగా భావిస్తారన్నారు. కార్యక్రమంలో తెలుగుభారతి సేవాసమితి కార్యవర్గ సభ్యులు కటారు సుధాకర్ తెలుగు భారతి సేవాసమితి రాధాకృష్ణులు మిగ్గన్న అందజేశారు. కార్యక్రమంలో తెలుగు భారతి సేవాసమితి అధ్యక్షులు సోమవరపు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి పెద వెంకట రెడ్డి, విశిష్ట అతిథి సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి, గౌరవాధ్యక్షులు అంకినపల్లి గోవిందరెడ్డి, తెలుగు భారతి సేవాసమితి గౌరవ సలహాదారు ఎస్ వి రమణయ్య, కెవి శేషా రెడ్డి, ఆర్థిక కార్యదర్శి ఒమ్మిన సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు దాసరి రామచంద్ర రావు, నారిసింహ రెడ్డి, వెంకట రెడ్డి, సహ ప్రధాన కార్యదర్శి గోపిరెడ్డి రామిరెడ్డి, ప్రచార కార్యదర్శి కలిశెట్టి రవీంద్ర కుమార్, మారంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కటారు సుధాకర్, వెంకటేశ్వర్లు, పలువురు ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. పెంచలయ్య



ముఖాముఖి

ప్రజాశక్తి-నెల్లూరు

వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు తమ ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య అన్నారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా, వరుసగా ఏర్పడుతున్న అల్పపీడనాల దృష్ట్యా సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్లు సైతం జిల్లాలో విజృంభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు తమ ఆరోగ్యంపై ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఆయన మాటల్లో...

ప్రశ్న. వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల నేపథ్యంలో ఇటీవల కాలంలో కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

జవాబు. జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా తాగునీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉంది. ఈ కారణంగా తాగునీటిని వేడి చేసి చల్లార్చి తాగటం ఆరోగ్యకరం. అదేవిధంగా నిల్వ చేసిన ఆహార పదార్థాలను స్వీకరించరాదు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ ఉండటం కారణంగా దోమలు పెరిగేందుకు అవకాశం ఉంటుంది. ఇంటి పరిసర ప్రాంతాల్లో దోమలు పెరగటం వాల్ల వాటి కాటుకు గురై ప్రజలు విషజ్వరాలకు గురవుతారు. దానివల్ల వైరల్ ఫీవర్లు, డెంగీ జ్వరాలు విజృంభించేందుకు అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఈ జ్వరాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఫీవర్ సర్వేలు నిర్వహజస్తున్నాం. ఫీవర్ సర్వేలో జ్వర పీడితుల సంఖ్య నమోదైన ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు చికిత్సలు అందజేస్తున్నాం. ఈ సీజన్‌లో వైరల్, డెంగీ జ్వరాల నుంచి రక్షణ పొందాలంటే ప్రజలు కాస్త అప్రమత్తంగా ఉండాలి. ఇంటి చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంది. దోమతెరలు విధిగా వాడాలి. ఒకటి రెండు రోజుల కంటె ఎక్కువగా జ్వరం, ఫ్ల్యూ వంటి అనారోగ్య సమస్యతో బాధపడుతుంటే వెంటనే వైద్యుడిని సంప్రదించి సలహా మేరకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకొని మందులు వాడుకోవాలి.

ప్రశ్న. జిల్లాలో పలు స్కానింగ్ సెంటర్లలో పిసిపిఎన్‌డిటి చట్టాన్ని అతిక్రమించి లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.. ఈ ఆరోపణలు మీ దృష్టికి వచ్చాయా..?

జవాబు. జిల్లాలో పిసిపిఎన్‌డిటి చట్టం పటిష్టంగా అమలు జరుగుతుంది. ఈ చట్టం అమలు తీరును పరిశీలించేందుకు క్రమం తప్పకుండా జిల్లా ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరుగుతున్నాయి. అంతేకాకుండా వారంలో రెండు , మూడు రోజులు క్రమం తప్పకుండా జిల్లాలోని ప్రయివేట్ వైద్యశాలలను, స్కానింగ్ సెంటర్లను, తనిఖీ చేస్తున్నాం. ఈ తనిఖీల సమయంలో రిజిస్టర్లు పరిశీలన చేస్తున్నాం. వాస్తవానికి ప్రయివేట్ వైద్యశాల నిర్వహించాలన్నా.. స్కానింగ్ సెంటర్లు నిర్వహించాలన్నా.. ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేసే సమయంలో ఈ అనుమతులు ఉన్నాయా.. లేవా.. పరిశీలిస్తున్నాం. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలకు నోటీసులు అందజేస్తున్నాం.

ప్రశ్న. క్షయవ్యాధి నిర్మూలనకు ప్రభుత్వ ఆదేశాల మేరకు అడల్ట్ బి.సి.జి. వ్యాక్సినేషన్ కార్యక్రమం జిల్లాలోని అన్ని కేంద్రాల్లో అమలు చేస్తున్నారా.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకొనే దిశగా వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారా..?

జవాబు. జిల్లాలో క్షయవ్యాధిని పూర్తి స్థాయిలో నివారించి భావితరాలకు క్షయ వ్యాధి రహిత జిల్లాగా అందజేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం సూచనల మేరకు అడల్ట్ బి.సి.జి. వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమం అమలు తీరును ఎప్పటికప్పుడు జిల్లా వైద్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి తెలుసుకుంటున్నాం. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో, నగర, రూరల్ పరిధిలోని యుపిహెచ్‌సి కేంద్రాలల్లో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ముఖ్యంగా సచివాలయ పరిధిలో ప్రతివారం ఆయా కేంద్రాల పరిధిలో నివాసం ఉన్న 60యేళ్లు దాటిన వారికి క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా వ్యాక్సినేషన్ చేస్తున్నాం. ఈ వ్యాక్సినేషన్‌పై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించి వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న. 'మంకీ పాక్స్' అనే వైరస్ వ్యాపిస్తుందని, ఈ వైరస్ భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల హెచ్చరికలు జారీచేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ మంకీ పాక్స్ వైరస్‌కు గురైన అనారోగ్యంతో వైద్యశాలలకు వెళ్ళిన కేసులు ఏమైనా ఉన్నాయా.. ఈ వైరస్ నివారణకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు..?

జవాబు. మంకీపాక్స్ కేసులు నమోదు అవుతున్నాయి. ప్రజలు తమ ఆరోగ్యంపై కరోనా సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకున్నారో అదేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికలు చేసింది వాస్తవమే. జిల్లాలో ఇటువంటి కేసులు నమోదు కాలేదు. విదేశాల నుంచి మన జిల్లాకు చెందిన వారు స్వస్థలాలలకు వచ్చిన సమయంలో వారికి అవసరమైన పరీక్షలు విమానాశ్రయంలో నిర్వహించి, పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని నిర్ధారించుకున్న అనంతరం జిల్లాలోకి ప్రవేశించే విధంగా అనుమతులు ఇస్తూ అవసరమైన జాగ్రతలు తీసుకున్నాం. ఇతర దేశాల నుంచి వచ్చిన వారు ఎవరికైనా తమ ఆరోగ్యంపై అనుమానం వచ్చిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. విజయవాడలో దుబాయి నుంచి వచ్చిన కుటుంబంలోని చిన్నారి శరీరంపై దద్దుర్లు రావడంతో మంకీ పాక్స్ కేసుగా వైద్యులు భావిస్తున్నారని, పాత ప్రభుత్వాస్పత్రిలో చిన్నారికి చికిత్స చేస్తున్నట్లు, కుటుంబం మొత్తాన్ని అధికారులు ఐసోలేషన్‌లో ఉంచడమే కాకుండా చిన్నారి నమూనాలను సేకరించి పూణే ల్యాబ్‌కు పంపించినట్లు మంకీ పాక్స్ కేసు నమోదైనట్లు సోషల్ మీడియాలు కథనాలు వస్తున్నాయి. వాస్తవాలు తెలుసుకొకుండా సోషల్ మీడియాలో ఇటువంటి ప్రచారాలు చేసి ప్రజలను భయాందోళనలకు గురి చేయకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.



ఆలయాల స్థలాలపై కబ్జాదారుల కన్ను

ప్రజాశక్తి-వరికుంటపాడు
పామూరులోని శ్రీ మదన వేణుగోపాల స్వామి ఆలయ భూముల పరిరక్షణలో అధికార యంత్రాంగం ఉదాసీనత, చట్టాల్లో లొసుగులు అక్రమార్కులకు వరంగా మారాయి. ఫలితంగా వందల యేళ్ల సుదీర్ఘ చరిత్ర ఉన్న ఆలయాల భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి. ఆలయాల ప్రాభవం క్రమంగా మసకబారుతోంది. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సొంత ఇలాకా నెల్లూరు జిల్లాలో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ఏకంగా దేవాదాయ శాఖ భూములనే దురాక్రమిస్తూ ప్రభుత్వానికి సవాళ్లు విసురుతున్నారు. వరికుంటపాడు మండలం వేంపాడు రెవెన్యూలో రూ.15 కోట్ల విలువగల 6.06 ఎకరాల దేవుడి భూములు వైసిపి నేతలు చదును చేసి ఆక్రమించారు. దేవాదాయ శాఖ పోలీసులకు పిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం పలు విమర్శలకు కారణమైంది. కలెక్టర్, ఎస్పి జోక్యం చేసుకుని ఆలయ భూములు కబ్జా కోరలు నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి
మండలంలోని గౌరవరం గ్రామంలో మానవ హక్కుల వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరు "శ్రీహిత్ కార్డియాక్ సెంటర్" సౌజన్యంలో గౌరవరం గ్రామం జెడ్‌పిహెచ్ స్కూల్ ప్రాంగణంలో గుండెకు సంబంధించిన వ్యాధుల నిపుణులు డాక్టర్ కె.భార్గవి. (కార్డియాలజీ) ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్, వైద్య సిబ్బంది సౌజన్యంలో ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మానవహక్కులు, వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, కె వి రాగయ్య, జిల్లా అధ్యక్షులు పి.కాంతారావు, జిల్లా సెక్రెటరీ ఆదిశేషయ్య, జాయింట్ సెక్రెటరీ పి.పవన్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

టిడిపివి మోసపూరిత వాగ్దానాలు

ప్రజాశక్తి-కావలి


మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి

ప్రజలను మభ్యపెట్టి మోస పూరితమైన దుష్ప్రచారాలు చేసి, హామీలు ఇవ్వడం వల్లే టిడిపి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడి పుడే ప్రజలు తాము పొరపాటు చేసామని అర్థం చేసుకుంటు న్నారని, భవిష్యత్తు వైసిపిదే అని మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలతో మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండలాల్లోని వైసిపి ముఖ్య నాయకులు వివిధ అంశాలపై తమ అభిప్రాయాలు తెలియజేశారు. అనంతరం రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపి నాయకులకు భయపడకుండా అభివృద్ధి పనులను ప్రోత్సహిస్తూ, ప్రజలకు నష్టం కలిగించే పనులు చేస్తే మాత్రం నిలదీయాలని సూచించారు. నియోజకవర్గంలో 98 శాతం సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు వైసిపికి చెందిన వారే ఉన్నారని, వారందరూ కూడా నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. గతంలో కావలి ఎంఎల్‌ఎ పని చేసిన వారెవ్వరూ కూడా చిరు ఉద్యోగులను తొలిగించి, వారి కుటుంబాలకు జీవనోపాధి కోల్పోయేలా చేసి, వారి కడుపు కొట్టిన చరిత్ర లేదన్నారు. కాని ఇప్పుడు కావలిలో టిడిపి ఎంఎల్‌ఎ ఆ పని చేస్తుండడం చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి నుంచి టిడిపిలోకి వెళ్లిన కొందరు వ్యక్తులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని, వైసిపి కార్యకర్తలు సానుభూతిపరులపై దాడులకు కూడా పాల్ప డుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే సోషల్ మీడియాలో అభూత కల్పనలతో కూడిన విషప్రచారాలు ఇదే బ్యాచ్ చేస్తున్నారని, అందరి సంగతి సమయం వచ్చినప్పుడు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ముఖ్యంగా కావలి నియోజకవర్గంలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న వారు భవిష్యత్తులో తీవ్ర పర్యవసనాలు అనుభవించడానికి కూడా సిద్ధంగా ఉండాలని రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో వైసిపి జెడ్‌పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

27న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-కావలి
కావలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 27వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ పి.శ్రీధర్ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పారిశుధ్యం, సీజనల్ వ్యాధుల నిర్ములనపై సమీక్ష, ఉపాధి హామీ పనులపై సమీక్ష, ఇతరాలు అజెండాగా చర్చిస్తామన్నారు. కనుక ఈ సమావేశానికి ఎంపిటిసిలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, కోఆప్టెడ్ సభ్యులు, సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు పాల్గొని జయప్రదం చేయాలని ఎంపిడిఒ కోరారు.

అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-సంగం
సంగంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఆదివారం మహా కరుణ మోగా శాఖాహార సద్భావన ర్యాలీ చేపట్టారు. స్థానిక వెంకయ్య స్వామి ఆలయం నుండి రాజరాజేశ్వరీ దేవి ఆలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మూగ జీవుల పట్ల కరుణ చూపించాలన్నారు.

కావలిని అభివృద్ధి చేస్తా..

- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్టారెడ్డి

ప్రజాశక్తి-కావలి
రానున్న ఐదేళ్లలో కావలి ప్రాంతం అభివృద్ధి చేసి, కావలి రూపు రేఖలు మారుస్తామని కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్టారెడ్డి తెలిపారు. "ది కావలి కిరాణా మర్చంట్స్ అసోసియేషన్" నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి – నారాయణ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎల్‌ఎను కిరాణా వ్యాపారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ పెద్దపెద్ద సూపర్ మార్కెట్‌లు వస్తున్న తరుణంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ కిరాణా షాపు యజమానులు వ్యాపారాలు చేస్తున్నారని తెలిపారు. ప్రతిఒక్కరూ నాణ్యమైన సరకులు అందిస్తూ, కస్టమర్ల అభిమానాన్ని చూరగొనాలని, వ్యాపారాలను విస్తరించాలని తెలిపారు. వ్యాపారులను అధికారులు ఇబ్బందులు పెట్టకుండా తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వంలో అన్యాయాలు, అక్రమాలు జరగవని, సాఫీగా వ్యాపారాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి మనపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. రామాయపట్నం పోర్టు, ఎయిర్ పోర్టు, ఫిషింగ్ హార్బర్, పారిశ్రామిక సంస్థల రాకతో కావలి కనకపట్నం కాబోతుందని తెలిపారు. కావలి ఒక గొప్ప నగరం కావడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు అవుదామన్నారు. మన తల్లిదండ్రులను ప్రేమించినట్లే కావలిని కూడా ప్రేమించాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ సభ్యులకు ఎంఎల్‌ఎ అభినందనలు తెలిపి సత్కరించారు. కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, పోతుగంటి శ్రీకాంత్, ఆర్య వైశ్య సంఘం కావలి అధ్యక్షులు తటవర్తి రమేష్, తిరివీధి ప్రసాద్, జనసేన కావలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


ఎంఎల్‌ఎను సన్మానిస్తున్న దృశ్యం

28న భూ బాధితుల సదస్సు



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-కావలి : గత ప్రభుత్వ కాలంలో వైసిపి నాయకులు, రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక పేదల భూములను లాక్కొని, భయ భ్రాంతులకు గురిచేసి ఉన్నారని, వారందరికీ అండగా సి.పి.ఐ. ఆధ్వర్యంలో విజయవాడ రైల్వే స్టేషన్ సమీపంలో దాసరి నాగభూషణరావు భవనంలో 28న భూ బాధితుల సదస్సును ఏర్పాటు చేస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో ఉన్న బాధితులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని స్థానిక "జర్నలిస్ట్ క్లబ్"లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైసిపి నేతలు, రాజకీయ నాయకులు పేదల భూములను బలవంతంగా లాక్కుని ఆక్రమించుకున్నారని, అలానే చిత్తూరు జిల్లాలో వైసిపి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన భూ భాగోతాలు బయటకు వస్తాయని, దానికి సంబంధించిన ఫైల్స్‌ను ఆర్‌డిఒ ఆఫీస్‌లో తగలబెట్టారన్నారు. అలానే అగ్రిగోల్డ్ బాధితుల భూములు కూడా బయటికి వచ్చేసరికి వాటిని కూడా తగుల బెడుతున్నారని ఆరోపించారు. కావున ఎవరైతే గత ప్రభుత్వంలో భూములు కోల్పోయిన బాధితులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారో, వారందరూ సిపిఐ ఆధ్వర్యంలో భూ బాధితుల సదస్సును ఏర్పాటు చేశామని, ఈ సదస్సులో బాధితులు వారి భూ వివరాలు చెప్తే సమస్యలను చర్చించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వివరించి బాధితులకు వారి భూములను ఇప్పించేందుకు సిపిఐ పోరాటం చేస్తుందని తెలిపారు. అలానే కావలికి సంబంధించిన మాజీ ఎంఎల్‌ఎ బంధువులు మద్దురుపాడు పాలకేంద్రం పక్కన ప్లాట్స్‌ను ఆక్రమించి ప్రహరీ గోడ కట్టారని, వారు కూడా వస్తామని తెలిపారన్నారు. వెంగయ్యగారి పాలెం, ఇతర ప్రాంతాలలో కూడా రైతుల పొలాలను రాయించుకుని రియల్ ఎస్టేట్ వేశారని ఆ పొలాలకు డబ్బులు చెల్లించకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారు కూడా ఈ సదస్సులో పాల్గొనాలని కోరారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శి బలిజేపల్లి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, సిపిఐ కావలి నియోజకవర్గం సహాయ కార్యదర్శి పి.బోసు, నాయకులు నరసింహారావు, చేవూరి కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు మంత్రి ఆనం నివాళులు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు మేజర్ పంచాయతీగా ఉన్న సమయంలో సర్పంచ్‌గా వ్యవహరించిన గుండాల హనుమాన్‌రెడ్డి మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా గుండాల హనుమాన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన ఆకస్మిక మరణం తనను బాధించిందని, ఆత్మకూరు మాజీ సర్పంచ్‌గా, సొసైటీ అధ్యక్షునిగా, మాజీ ఎంపిటిసిగా ఆయన సేవలు అందించారని, ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన కుమారుడు మెడికోవర్ హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ అనిల్ కృష్ణారెడ్డిని పరామర్శించి వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయనవెంట సాంబశివ ఛారిటబుల్ ట్రస్టు అధినేత కంచి పరమేశ్వరరెడ్డి, ఉరిమిండి వెంకటేశ్వరరెడ్డి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, కేత విజయభాస్కర్ రెడ్డి, కాలం బుజ్జిరెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, సూరా శ్రీధర్ రెడ్డి, సూరా శ్రీనివాసులరెడ్డి తదితరులున్నారు.

మలుపులు వద్ద రోడ్డు ప్రమాదాలు


- సూచికల బోర్డులు లేకపోవడమే కారణమంటున్న వాహనదారులు

ప్రజాశక్తి -వరికుంటపాడు


హెచ్చరిక బోర్డులు లేని మలుపురోడ్డు

మండల వ్యాప్తంగా ఉన్న ప్రధాన రహదారుల్లో మలుపుల వద్ద ప్రమాదల సూచికల బోర్డులు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుతూనే జరుగుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే రహదారులో ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. అధికారులు మాత్రం నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని వాహనదారులు వాపోయారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణించాలంటే, ప్రాణాలు అర చేతుల్లో పెట్టుకుని ప్రయాణిచిసల్సిన పరిస్థితి ఏర్పడింది. కనీసం ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మలుపులు వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

పొదుపు సభ్యులకు చెక్కులు అందజేత




ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి
మండల పరిధిలోని స్వయం సహాయక సభ్యులకు ఎపిఎం ఖాజా రహమతుల్లా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆదివారం స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో పిఎం మోడీ లైవ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎపిఎం ఖాజా రహమతుల్లా లక్‌పతి దీదీలు, స్వయం సహాయక సంఘాలకు ప్రశంసాపత్రాలు అందజేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రూ.లక్ష తక్కువ కాకుండా ఆయా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. దాంతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తమ కుటుంబాన్ని ఆర్థికంగా ముందుకు సాగించాలని మండల పరిధిలోని అన్ని స్వయం సహాయక గ్రూపులో మహిళను ఎంపిక చేసి ఈ కార్డులను అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిసిలు అనిల్, శ్రీను, రత్నకుమారి లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : దేశంలో మహిళలను ఆర్థిక స్థితి మంతులుగా తయారు చేయడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం లక్ పతీ దీదీ స్కీమ్‌ను ప్రవేశ పెట్టారని ఆత్మకూరు వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ లైవ్ టెలికాస్ట్‌లో ప్రసంగించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు కేత విజయభాస్కర్ రెడ్డి, సుంకర పెంచలయ్య చౌదరి ఆధ్వర్యంలో లక్ పతి దీదీ లకు రూ.కోటి యాభై లక్షల చెక్కును 178 మంది మహిళలకు వారి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక స్థితి మంతులుగా తయారు చేయడానికి బ్యాంకర్ల ద్వారా లోన్లు తప్పించి ఆర్థిక స్థితి మంతులుగా తయారు చేయడమే ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ఎపిఎం వెంకమ్మ, సిసిలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : స్థానిక వెలుగు కార్యాలయంలో ఆదివారం ఎపిఎం విజయలక్ష్మి లఖ్‌పతి దీదీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పొదుపు మహిళలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉపన్యాసాన్ని లైవ్ ద్వారా వినిపించారు. ఈ సందర్భంగా లఖ్ పతి దీదీ కార్యక్రమానికి ఎంపికైన పొదుపు మహిళలకు సర్టిఫికెట్స్ అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి సర్పంచి రమణమ్మ, ఎంపిపి పద్మావతమ్మ, బిజెపి, టిడిపి, జనసేన నాయకులు పాల్గొని పొదుపు మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశారు. అదేవిధంగా 217 సంఘాలకు రూ.12 కోట్ల 62 లక్షల 50వేల బ్యాంకు లీకేజీ రుణాల చెక్కును పొదుపు మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు విజయలక్ష్మి, టిడిపి నాయకులు బాణా శ్రీనివాసులు రెడ్డి, షేక్.బాబు, జనసేన నాయకులు ఆనందరావు, భాస్కర్, పొదుపు సభ్యులు పాల్గొన్నారు.



పెళ్లికానుక అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి
టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి పెళ్లి కానుకను అందజేశారు. ఆదివారం ఆయన నివాసంలో పట్టణంలోని హరిజనవాడకు చెందిన ఈర్ల నాగమణి తల్లి చిన్నమ్మి వివాహానికి మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకట రెడ్డి రూ.5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని గత 10 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పేదలకు మన ఫౌండేషన్ సేవలు ఎప్పుడు అందుతాయని ప్రతి సమస్య తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నిత్యం నియోజకవర్గంలోని ప్రజల సమస్యల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మన ఫౌండేషన్ అండగా వుంటుందన్నారు. కార్యక్రమంలో మన ఫౌండేషన్ సభ్యులు వధువు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.